క్లుప్తంగా

'తుమ్మల' ప్రత్యేక పూజలు



సాయిబాబాను దర్శించుకుంటున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని పలు దేవాలయాలను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారిని, వీడీవోస్ కాలనీలోని సాయిబాబా మందిరాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు శాస్త్రోక్తంగా స్వామివారి దర్శనం కల్పించి పూజలు చేయించారు. ఆయన వెంట నగరంతో పాటు పలు ప్రాంతాలకు చెందిన అనుచరగణం ఉంది.

సన్మానం



నారాయణరావును సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

నేలకొండపల్లి: జాతీయస్థాయిలో భువనేశ్వర్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్‌లో ర్యాంక్ సాధించిన ఓరుగంటి సాయిశ్రీమాన్ కుటుంబాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి కి చెందిన ఓరుగంటి నారాయణరావు కుమారుడు ఓరుగంటి సాయి శ్రీమాన్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్స్ జాతీయస్థాయిలో జరిగిన పరీక్షలో సత్తా చాటి 413వ ర్యాంక్ సాధించాడు. ఉచిత సీట్ పొందిన సందర్భంగా భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో తండ్రి నారాయణరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సొసైటీ సభ్యులు యలమద్ది లెనిన్, కేవీ చారీ, నంచర్ల దేవీప్రసాద్, యుగంధర్, గెల్లా జగన్‌మోహన్‌రావు, వి.భాస్కర్, జనార్ధన్‌రావు, రఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డిని పరామర్శించిన 'కందాల'

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారంలో అనారోగ్యానికి గురైన నాగవెల్లి వెంకటరెడ్డిని ఆదివారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో మంత్రి పువ్వాడ పర్యటన

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్ర రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మంలో పర్యటించనున్నారు. ఉదయం 10.10 గంటలకు టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్ వద్ద ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి వెళ్లనున్నారు. 10.30 గంటలకు 38వ డివిజన్‌లో వాడవాడ పువ్వాడ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సాయంత్రం 4 గంటలకు రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 4.20 గంటలకు మండలంలోని దోనబండ గ్రామంలో 4.40 గంటలకు ఈర్లపూడి గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	అవతార్-2
వినోద	ఖుషి
సాయిరాం	అవతార్-2
ఆదిత్య	18 పేజెస్
శ్రీనివాస	ధమాకా
సుందర్	నువ్వే నా ప్రాణం

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	16	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	46	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	30	చుక్కకూర	2
బోడ కాకర	80		10
బీర	30	తోటకూర	2
దొండ	36		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	46		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		20
చామగడ్డ	60	పుదీన	1
క్యారెట్	24		15
క్యాప్సికం	46	-ఖమ్మం వ్యవసాయం	

కొంగొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..

ఉరకలేసిన నూతనోత్సాహం..

- విద్యుత్ కాంతులతో ధగధగ మెరిసిన పట్టణాలు
- ఎటు చూసినా టపాసుల మోతలు.. యువత కేరింతలు
- పలు చోట్ల ఆటల పోటీల నిర్వహణ
- భక్తులతో ఆలయాలన్నీ కిటకిట

విద్యుత్ వెలుగులు.. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా వ్యాప్తంగా హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. బాణసంచా వెలుగుల్లో పట్టణాలన్నీ శోభాయమానంగా మెరిసిపోయాయి. గతేడాది జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్ చేసుకుని వేడుకలు నిర్వహించుకున్నారు. పలుచోట్ల కేక్‌లు పంచగా.. మరికొన్ని చోట్ల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు తమ తమ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అంతా మంచే జరగాలని కోరుకున్నారు. భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం సహకారనగర్: జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో.. పోలీస్ అధికారులు, సిబ్బంది



అదనపు కలెక్టర్ స్నేహలతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఆర్‌డీఓ విద్యాచందన



ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్



నేలకొండపల్లి: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు



ఖమ్మంగాంధీచౌక్: జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో కేక్‌ను కట్ చేస్తున్న చైర్మన్ ఉమామహేశ్వరరావు, పక్కన కార్యదర్శి మంజువాణి



ఖమ్మంక్రైం: చిన్నారులకు కేక్ తినిపిస్తున్న సీపీ



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ట్రెసా) నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్



ఖమ్మంమయూరిసెంటర్: కేక్‌లు పంచుతున్న వైఎస్సార్ టీపీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తుంపాల కృష్ణమోహన్



కూసుమంచి: చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి



ఖమ్మంమయూరిసెంటర్: మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు



మంత్రికి నోట్ పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ నీరజ దంపతులు



నేలకొండపల్లి: రాజేశ్వరపురం పంచాయతీలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ దండా పుల్లయ్య



తిరుమలాయపాలెం: చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఫాదర్, క్రైస్తవులు



ఖమ్మంవ్యవసాయం: సీనియర్ కార్మిక సంఘ నేత నున్నా మాధవరావును సత్కరిస్తున్న ఖమ్మం మార్కెట్ కార్మిక సంఘాల ప్రతినిధులు



ఖమ్మం సహకారనగర్: జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీ సీఈఓ అప్పారావు, మహిళా ఉద్యోగులు



ఖమ్మంమయూరిసెంటర్: మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీబీ చైర్మన్ నాగభూషణం



ఎస్పీ డీడీకి శుభాకాంక్షలు తెలుపుతున్న వసతి గృహం సంక్షేమ అధికారుల ఫోరం బాధ్యులు



ఖమ్మంవ్యవసాయం: ఇల్లెందు క్రాస్ రోడ్‌లోని రైతుబజార్‌లో ..



రఘునాథపాలెం: మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల ప్రజాప్రతినిధులు, నాయకులు



తిరుమలాయపాలెం: కొక్కిరేణిలో..



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ట్రెసా నాయకులు సునీల్‌రెడ్డి, శ్రీనివాసరావు



రఘునాథపాలెం: పాటివారిగూడెంలో ముగ్గుల పోటీ విజేతకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ

ఖమ్మం సహకారనగర్: వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ వీపీ గౌతమ్ ఆవిష్కరించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆయనను టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్ నాయకులు వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్..



యూటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించేలా చూడాలని సూచించారు. అనంతరం యూటీఎఫ్ నాయకులు పలు సమస్యలను విన్నవించారు. ప్రధానంగా 317జీఓ ద్వారా జిల్లాకు వచ్చిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయింపు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, నాయకులు బుర్రి వెంకన్న, షమీ, రాంబాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్..



టీపీటీఎఫ్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ వీపీ గౌతమ్ ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌లు పలు సమస్యలను విన్నవించగా సానుకూలంగా కలెక్టర్ స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంగళరావు, ప్రసాదరావు, యాకుబ్ పాషా, నాగుల్‌మీరా, యల్లయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ క్యాలెండర్..



ఖమ్మం మామిళ్లగూడెం: నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో లేబర్ ఆఫీసర్ పీవీకే శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక శాఖ ఎప్పుడు కార్మికుల పక్షాన పనిచేస్తుందన్నారు. అనంతరం ఆ సంఘ నగర నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా బాణాల వీరబ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా సోమనాగరాజు కుమార్, కోశాధికారిగా తాటికొండ రవీంద్రాచారి ప్రమాణ స్వీకారం చేశారు. అనుగోజు శ్రీనివాసరావు, పాలడుగు మురళీనగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాటికొండ పుల్లయ్య, అలవాలినాగేశ్వరావు, పాలుడుగు నాగేశ్వరావు, కొమరగిరి చామాచారి, వెంకటేశ్వర్లు, వీరభద్రచారి, ఉపాధ్యక్షులు, ప్రచార కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వద్దిరాజు యువసేన క్యాలెండర్..



ఖమ్మంమయూరిసెంటర్: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మంమయూరిసెంటర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వద్దిరాజు యువసేన ఆధ్వర్యంలో నానబాల హరీష్ రూపొందించిన క్యాలెండర్‌ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించారు. ఖమ్మానికి చెందిన రవిచంద్ర అభిమానులు ఆదివారం పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు వెళ్లారు. రవిచంద్ర నివాసంలో యువసేన ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించారు. ఎంపీ రవిచంద్ర ప్రజలందరి దీవెనలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని.. రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు యువసేన నాయకులు నానబాల హరీష్, సచ్చు ప్రవంత్, కన్నా, గురిజాల అరవింద్, ఇండ్ల శ్రీకాంత్, బిందు సారథి, ఉమేష్, సైదులు, మహేష్, సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

జీఎంపీఎస్ క్యాలెండర్..



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: గొర్రెలు, మేకల పెంపకందారుల జీఎంపీఎస్ ఖమ్మం జిల్లా కమిటీ 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక గుమస్తాల సంఘ భవనంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నగదు బదిలీకై భవిషత్‌లో దశలవారి ఉద్యమాలు చేపడతామని అన్నారు. జిల్లా అధ్యక్షుడు చింతలచెర్వు కోటేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్లెబోయిన చంద్రం, అల్లిక వెంకటేశ్వరావు, ఎర్ర శ్రీకాంత్, చిత్తారు సింహాద్రి, లింగయ్య, మామిళ్ల వెంకటేశ్వర్లు, నర్సింహారావు, సూర్యనారాయణ, శివరాం, రామారావు, సుధీర్, కోటేశ్వరావు, వెంకటేశ్వర్లు, బందారు యాకయ్య, శ్రీను, ఉపేందర్, మల్లికార్జున్, వెంకన్న, వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీశైలం, సాయి తదితరులు పాల్గొన్నారు.

కోరేగావ్ అమర వీరుల ఆశయాలను సాధించాలి



ఖమ్మం మామిళ్లగూడెం: యూనిట్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో.. నివాళులు




నేలకొండపల్లి: అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

నేలకొండపల్లి/ఖమ్మం మామిళ్లగూడెం: కోరేగావ్ అమరవీరుల ఆశయాలను సాధించాలని జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు యల్లయ్య, మాలమహానాడు జిల్లా నాయకుడు బట్టపోతుల ప్రకాశం పిలుపునిచ్చారు. బీమ్ కోరేగావ్ మహావీరుల విజయోత్సవ దినం సందర్భంగా ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో, ఖమ్మం నగరంలోని జెడ్పీ సెంటర్ వద్ద యూనిట్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోరేగావ్ యుద్ధం వలన అనేక మంది ప్రాణాలు కోల్పాయారని అన్నారు. వారి ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల ఈదయ్య, నాగేశ్వరరావు, ప్రముఖ కవి చిలకబత్తిని వీరబాబు, నాయకులు కనకయ్య, కనకరాజు, ఉప్పలమ్మ, వెంకటేశ్, రాజు,సుందర్‌రావు, మధు, ప్రేమ్‌కుమార్, శ్రీనివాసరావు, ఆదినారాయణ, మంగయ్య రామారావు, రవికుమార్, హుస్సైన్, ప్రభాకర్, శ్రీనివాసరావు, భద్రూనాయక్, నజీమా, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

పేరుకే పెద్దాస్పత్రి..!



నేలకొండపల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పేరుకే పెద్దస్పత్రి.. సేవలు మాత్రం కనబడవు. దీనిలో వైద్యుల కొరత వెంటాడడంతో ప్రజలకు వైద్య సేవలు అందటం లేదు. ఒక్క వైద్యుడితోనే సేవలు అందిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్య విధాన పరిషత్‌లోకి వెళ్లితే బాధలుపోతాయని అనుకున్నారు కానీ సేవలు కనుమరుగయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీహెచ్‌సీలోని వైద్యుల కొరతను త్వరగా తీర్చాల్సిందిగా కోరుతున్నారు.

- నేలకొండపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : కె. రాజేష్, సీహెచ్‌సీ హెడ్, నేలకొండపల్లి
సెల్ నంబర్ : 96521 65882